# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.22.11-2018.**

# మహిళ హత్య మరియు దోపిడీ కేసులో నిందితురాలి అరెస్ట్

***ఆమె వద్ద నుండి సుమారు రూ.2.50 లక్షల విలువైన 84 గ్రాముల బంగారం స్వాధీనం***

ది.24.03.18న విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి, న్యూ ఆర్.ఆర్.పేట రోడ్డు, ఫార్చున్ హైట్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.305లో గుర్తు తెలియని వ్యక్తులు ఒంటరిగా ఉన్న 57 సం॥ల పేరం నాగమణి అనే మహిళను హత్య చేసి, అనంతరం ఆమె వంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్న ఘటన చోటుచేసుకుంది.

**పోలీసు దర్యాప్తు :**

ఈ కేసు పురోగతిలో భాగంగా పెండిగ్‌లో ఉన్న కేసులను త్వరగా చేధించాలని సంచలనం కలిగించి సవాల్‌గా మారిన అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ హత్య దోపిడీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారు నగర పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. విజయవాడ నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో మరియు నగరం నుండి బయటకు దారితీసే అన్ని రహదారుల్లో నగర పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు నేరం జరిగిన ప్రదేశంలో చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో మరియు నేరం జరిగిన రోడ్డులోని మరియు అపార్ట్‌మెంట్‌కు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల ఫుటేజీని వివరాలను సేకరించడంతో పాటు అనుమానితుల ప్రవర్తనపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

- ⇨ **కేసు వివరాలు :** క్రైం నెం.153/18, అండర్ సెక్షన్ 302, 380 ఐపిఎస్, అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్, నార్త్ సబ్ డివిజన్.
- ⇨ **నేరం జరిగిన ప్రదేశం, తేదీ వివరాలు :** క్రొత్త రాజరాజేశ్వరిపేట రోడ్డు, ఫార్చ్యున్ హైట్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.305, తేదీ.24.03.2018.
- ⇨ **ఫిర్యాది వివరాలు :** పేరం కళ్యాణరెడ్డి (మృతురాలి పెద్ద కుమారుడు)
- ⇨ **దోపిడీ చేసిన సొత్తు వివరాలు :** ఎఫ్.ఐ.ఆర్. ప్రకారం బంగారు గాజులు-4, బంగారు చైన్-1, శ్యామ్‌సంగ్ సెల్‌ఫోన్-1.
- ⇨ **నిందితురాలి వివరాలు :** మహ్మద్ ఆసియా బేగం, అలియాస్ బేగం, 46 సం॥.
- ⇨ **అరెస్ట్ వివరాలు :** ది.22.11.2018న సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి నందు రైతు బజార్ వద్ద.
- ⇨ **స్వాధీనం చేసుకున్న దోపిడీ సొత్తు వివరాలు :** బంగారు గాజులు-4, బంగారు చైన్-1, రెండు పేటల బంగారు చైన్-1. **మొత్తం సుమారు 2.50 లక్షల విలువైన 84 గ్రాముల బంగారం.**

ఈ కేసుకు సంబందించి జరిగిన సంఘటనపై మృతురాలి పెద్ద కుమారుడు అయిన పేరం కళ్యాణ రెడ్డి(39) అనే వ్యక్తి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన తల్లి గారిని హత్య చేసి, వంటిపై ఉన్న ఆభరణాలు దొంగిలించినట్లు ది.24.03.2018వ తేదిన అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఈ కేసును అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపట్టడం జరిగింది. జరిగిన సంఘటనపై నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించడంతో పాటు చుట్టు ప్రక్కల నివాసితులను విచారించడం జరిగింది. ఐతే నేరం జరిగిన విధానం చుట్టు ప్రక్కల నివాసితులు ఇచ్చిన సమాచారం మేరకు తెలిసిన వ్యక్తుల పని అయి ఉండవచ్చనే అనుమానంతో నిఘా ఏర్పాటు చేయడంతో ద్వారా హత్యకు గురైన పేరం నాగమణి ఫ్లాట్‌కు ఎదురుగా ఉన్న ఫ్లాట్ నెం.306లో అద్దెకు ఉంటున్న మహమద్ ఆసియా బేగం అలియాస్ బేగంను నిందితురాలిగా గుర్తించి ది.22.11.2018న ఆమెను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి దోపిడీ సొత్తు మొత్తం సుమారు రూ.2.50 లక్షల విలువైన బంగారు 84 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

*(మిగతాది తరువాత పేజీలో....)*

**<u>నేరం చేసిన స్వభావం:</u>**

హత్యకు గురైన పేరం నాగమణికి ఇద్దరు మగపిల్లలు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వారందరికి వివాహాలు అయ్యి వేరుగా జీవిస్తున్నారు. నాగమణి తన భర్త పేరం కోటి రెడ్డి మూడు సంవత్సరాల క్రితం మరణించడం వలన 2018 జనవరి నెలలో ఫార్చున్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం.305ను కొనుగోలు చేసి ఒంటరిగా జీవిస్తుంది.

నాగమణి ఇంటి ఎదురుగా ఉన్న ఫ్లాట్ నెం.306లో ఫిబ్రవరి నెలలో నిందితురాలైన ఆసియా బేగం తన కుటుంబంతో అద్దెకు దిగింది. ఆసియా బేగం భర్త ఉద్యోగిగా పనిచేస్తుండగా, ఇంటి ముందు ఉంటున్న నాగమణితో ఆసియా బేగం పరిచయం ఏర్పడగా ప్రతిరోజు మాట్లాడుకుంటుండేవారు. ది.21.03.2018న ఆసియా బేగంకు మరియు ఆమె భర్తకు కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవ జరగ్గా, ఈ గొడవ విషయంపై నాగమణి ఆసియా బేగంను పలుమార్లు రెట్టించడం జరిగింది. ది.23.03.2018వ తేది ఉదయం సమయంలో మరలా నాగమణి అసియాబేగం ఫ్లాట్‌లోనికి వచ్చి మరలా నీవు నీ భర్తకు సొంత భార్యవా? లేక ఉంచుకున్న దానివా? అని ప్రస్తావించడం వలన ఆ మాటలకు విపరీతమైన కోపంతో నాగమణి జుట్టుపట్టుకుని ఎదురుగా ఉన్న గొడకు బలంగా కొట్టగా నాగమణి తలకు వెనుక భాగంలో బలంగా తగలడం వలన నాగమణి స్పృహకోల్పోయి ఆసియా బేగం ఫ్లాట్‌లోనే క్రింద పడిపోవడం జరిగింది. ఎంత సేపటికి నాగమణి లేవక పోవడంతో కంగారు పడి ఎవరైనా చూస్తారనే అనుమానంతో ఆసియా బేగం ఫ్లాట్ ప్రధాన ద్వారం వేసి స్పృహతప్పి పడి ఉన్న నాగమణిని పలు విధాలుగా లేపటానికి ప్రయత్నించగా నాగమణి లేవకపోవడంతో ఆమె మృతిచెందినది అని భావించింది. అనంతరం నాగమణి మృతదేహాన్ని ప్రక్కనే ఉన్న బెడ్‌రూమ్‌లో పెట్టి తాళం వేసి, ఏమితెలియనట్లు హాలులోని సోఫాలో కూర్చుని ఆదే రోజు మధ్యాహ్నం 1 గంట సమయంలో మరలా నాగమణిని ఉంచిన గదిలోకి వెళ్ళి స్వాస ఆడుతుందో లేదో చూచుకుని అప్పుడు నాగమణి చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చింది. తన మీదకు నేరం రాకుండా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నాగమణిని చంపినట్లు చిత్రీకరించాలనే ఉద్దేశ్యంతో ఆమె మెడను తన చున్నీతో బలంగా బిగించి అరగా ఏర్పడేటట్లు చేసింది. అనంతరం నాగమణి ఒంటిపైన ఉన్న బంగారు వస్తువులను దొంగిలించుకుని పోయినట్లుగా చిత్రీకరించాలనే ఉద్దేశ్యంతో, ఆమె వంటిపైన ఉన్న బంగారు నగలను మరియు తాళాల గుత్తి మరియు సెల్‌ఫోన్‌లను దొంగిలించి అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో నాగమణి యొక్క మృతదేహాన్ని ఈడ్చుకుని వెళ్ళి నాగమణి ఫ్లాట్ నెం.305లో డోరు ప్రక్కగా పడవేసి పోలీసు వారికి ఎటువంటి ఆనవాళ్ళు కనిపించకుండా ఆసియా బేగం ఫ్లాట్ మరియు మృతురాలి ఫ్లాట్‌లో నీటితో శుభ్రం చేసి జాగ్రత్తలు తీసుకుంది.

నివాసిత ప్రాంతాల్లో సంచలనం కలిగించి సవాల్‌గా మారిన ఈ హత్య దోపిడీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ అదేశాలపై క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి స్వీయ పర్యవేక్షణలో క్రైమ్ ఏసిపి మక్బూల్ మరియు ఎస్ఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందమైన హెచ్‌సి 1050 వి.రాంబాబు, హెచ్‌సి 1360 ఎన్.అంజిబాబు, పిసి 1275 జి.ప్రవీణ్‌కుమార్, పిసి 66 మహ్మద్ సర్ధార్ మరియు పిసి 1873 ఎస్.కిశోర్‌బాబులు సంయుక్తంగా వివరాలను సేకరించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టడం ద్వారా నిందితురాలిని గుర్తించి ది.22.11.2018న సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి నందు రైతుబజార్ వద్ద బంగారపు వస్తువులతో అనుమానంగా తిరుగుతున్న ఆసియా బేగంను అదుపులోకి తీసుకుని అమె వద్ద నుండి దోపిడీ సొత్తు మొత్తం సుమారు రూ.2.50 లక్షల విలువైన బంగారు 84 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించి నిందితురాలిని గుర్తించి ఆమెను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరచిన సీసీఎస్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

--xx--